నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
యాదాద్రి భువనగిరి
మంగళవారం 26 డిసెంబర్ 2023 TUESDAY, DECEMBER 26, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు : 8 PAGES



శ్రీరాముడి అలంకారంలో తిరువీధుల్లో ఊరేగుతున్న స్వామివారు

# శ్రీరాముడిగా.. వేంకటేశ్వరుడిగా..

## అలంకార సేవలో దర్శనమిచ్చిన లక్ష్మీనరసింహ స్వామి

## యాదగిరిగుట్టలో వైభవంగా అధ్యయనోత్సవాలు

## వరుస సెలవులతో గుట్టకు పోటెత్తిన భక్తజనం

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధానాలయంలో అధ్యయనోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. మూడోరోజు సోమవారం స్వామివారికి నిత్యారాధనల అనంతరం ఆలయ మొదటి ప్రాకార మండపంలో తిరుప్పావై గోష్టి నిర్వహించారు. అనంతరం నవ కలశ పూజలు, నమ్మాళ్వారుకు అభిషేకం జరిపారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా లక్ష్మీనరసింహ స్వామి ఉదయం శ్రీరాముడు.. సాయంత్రం వేంకటేశ్వరుడి అలంకారంలో దర్శనిమిచ్చారు. వరుస సెలవుల నేపథ్యంలో గుట్టకు భక్తులు భారీగా తరలివచ్చారు. దాంతో మాఢ వీధులు, క్యూ కాంప్లెక్స్ కిటకిటలాడాయి.

– యాదగిరిగుట్ట, డిసెంబర్ 25

8లో..



భువనగిరిలోని మన్న చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

# ఘనంగా క్రిస్మస్

## చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు.. కేక్ కటింగ్‌లు

ఆకట్టుకున్న ఏసుక్రీస్తు జనన ఘట్టాలు
అలరించిన గీతాలాపనలు
క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు
తెలిపిన ప్రజాప్రతినిధులు

5లో..



క్రిస్మస్ వేడుకలు సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. శాంతి, ప్రేమ, కరుణకు ప్రతిరూపమైన ఏసుక్రీస్తును కొలుస్తూ క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అర్ధరాత్రి నుంచే కేక్ కటింగ్‌లు చేసి, కొవ్వొత్తులు వెలిగించారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పాస్టర్ల బోధనలు, భక్తి గీతాలతో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడింది. పలు చర్చిల వద్ద ఏర్పాటు చేసిన ఏసుక్రీస్తు జనన వృత్తాన్ని తెలియజేసే ఘట్టాలు ఆకట్టుకున్నాయి. శాంటాక్లాజ్ వేష ధారణలో చిన్నారులు అలరించారు. మునుగోడులో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, భువనగిరిలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, పలుచోట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

– భువనగిరి అర్బన్, డిసెంబర్ 25

# యాసంగి షురూ

## వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు

ఈ సారి వరి వైపే మొగ్గు..
పలు ప్రాంతాల్లో జోరుగా నాట్లు
గతేడాది కంటే 49వేల ఎకరాల్లో తగ్గనున్న సాగు
వర్షాభావ పరిస్థితులే కారణం
ఇంకా జమ కాని రైతు బంధు డబ్బులు
అవసరాల కోసం అన్నదాత ఇక్కట్లు



2లో..

జిల్లాలో యాసంగి సాగు పనులు ప్రారంభమయ్యాయి. ధాన్యం కొనుగోళ్లు పూర్తవ్వడంతో రైతులు వ్యవసాయం పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రస్తుతం వరి ధాన్యానికి డిమాండ్ ఉన్న నేపథ్యంలో యాసంగిలోనూ దానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఈ సారి సాగు విస్తీర్ణం కొంత తగ్గనున్నది. గతేడాది 3,10,165 ఎకరాల్లో వరి వేయగా ఈ సంవత్సరం 2,61,150 ఎకరాల్లో సాగు అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇప్పటికే పలుచోట్ల దుక్కిదున్నడం చేపడుతుండగా మరి కొన్ని చోట్ల వరినాట్లు జోరుగా సాగుతున్నాయి. మరో వారం రోజుల్లో మరింత ఊపందుకోనున్నాయి. మన దగ్గర సాగు పనులు పుష్కలంగా ఉండడంతో ఇతర రాష్ట్రాల నుంచి కూలీలు వచ్చి వరి నాట్లు వేస్తున్నారు. మరోవైపు రైతులకు పంట పెట్టుబడి సాయంగా ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధు డబ్బులు బ్యాంకు ఖాతాల్లో ఇంకా జమ కాలేదు. దాంతో సాగుకు ఇబ్బందులు తప్పడం లేదు.

– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ)

# అర్హులందరికీ బీమా.. బ్యాంక్ అకౌంట్

ఊరూరా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

ప్రత్యేక వాహనాలతో పల్లెపల్లెనా ప్రచారం
వివిధ స్కీమ్‌లు అందించడమే లక్ష్యంగా
డిసెంబర్ 16న ప్రారంభమైన యాత్ర
రేపటితో ముగియనున్న ప్రచారం

4లో..



రాజాపేట మండలం జాలలో వరి నాట్లు వేస్తున్న ఉత్తరప్రదేశ్ కూలీలు